

నేడు తిరుపతికి సిఎం రాక

ముందస్తు భద్రత ఏర్పాట్లపై ఎస్పీతో కలెక్టర్ సమీక్ష



సిఎం పర్యటనపై ముందస్తు భద్రత ఏర్పాట్లపై ఎస్పీతో కలిసి సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ, రేణిగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 24న బుధవారం తిరుపతి పర్యటన సందర్భంగా చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఎస్పి పరమేశ్వరరెడ్డి, జాయింట్‌కలెక్టర్ శుభంభవల్స్‌లతో కలసి మంగళవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో ఈనెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి పర్యటనకు సంబంధించి ఏఎస్ఎల్‌లో (ముందస్తు భద్రత లైజన్)పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 24న బుధవారం తిరుపతి తాజ్ హోటల్‌లో నిర్వహించే ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అందులో భాగంగా ఎలాంటి చిన్నపాటి లోపలకు తావివ్వరాదన్నారు. బుధవారం సాయంత్రం 4.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డుమార్గాన 4.30 గంటలకు తాజ్ హోటల్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం హోటల్ నుంచి బయలుదేరి 5.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని, భద్రతా ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని సూచించారు. వైద్యశాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ రూమ్, అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎస్పి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని విధులు కేటాయించిన పోలీస్ అధికారులకు భద్రతపై తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, ఏర్పోర్ట్ సిఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, ఎఎస్పీ విమల కుమారి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల రాజారఘువీర్, పౌర సరఫరాలశాఖ మేనేజర్ సుమతి, జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, ఇన్స్పెక్టర్ రెడ్డప్ప రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వంతో చర్చలు సఫలం

- అంగన్వాడీల సంబరాలు
- సమ్మె విరమణ



తిరుపతిలో..



గూడూరులో..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వంతో సోమవారం రాత్రి జరిగిన చర్చలు సఫలమైన నేపథ్యంలో అంగన్వాడీల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడీలు సమ్మెను విరమించి సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. సిఐటియు అనుబంధ అంగన్వాడి నాయకురాలు రేవతి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లన్నిటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒప్పుకోవడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం, జీవిత బీమా గ్రాట్యూటీ సౌకర్యం కల్పించడం, మినీలను రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వడం గొప్ప పరిణామమన్నారు. అదేవిధంగా అంగన్వాడీల వేతనాలు పెంపు అంశంపై మరో రెండు, మూడు రోజుల్లోనే స్పష్టమైన హామీతోపాటు, అధికారక ప్రకటన కూడా వెల్లడిస్తామంటూ ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి సానుకూలమైన స్పందన రావడంతో అంగన్వాడీలు సమ్మెను విరమించి మంగళవారం నుంచి విధుల్లోకి హాజరవుతున్నట్లు తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, సౌజన్య పాల్గొన్నారు.

తిరుపతి టౌన్: బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం ముందు అంగన్వాడీల దీక్షా శిబిరంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రంగులను చల్లుకొని అందరూ ఆనందంగా సంబరాలు జరుపుకన్నారు. రేపటినుండి విధుల్లోకి వెళతామని ఇన్ని రోజులపాటు తమకు అండగా ఉన్న సిఐటియు, కార్మిక సంఘాల నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు చెప్పారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే 42 రోజులు పాటు పోరాడి ఘనమైన చరిత్ర అంగన్వాడీలకు దక్కిందని, ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా బెదిరింపులకు ప్రలోభాలకు లొంగకుండా ఆత్మవిశ్వాసంతో పోరాడి వేతనాలు పెంచుకోవడం, సమ్మె కాలంలో కూడా ప్రభుత్వం వేతనాలు ఇస్తానని ప్రకటించడం కార్మికుల గొప్ప విజయం అని తెలిపారు. సిఐటియు నాయకులు జి.బాలసుబ్రమణ్యం, టి.సుబ్రహ్మణ్యం, యూనియన్ గౌరవాధ్యక్షులు కెఎన్ఎస్.ప్రసాదరావు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో మంగళవారం అంగన్వాడీలు సమ్మె శిబిరం నుంచి ప్రదర్శనగా బయలుదేరి టవర్ క్లాక్ సెంటర్‌కు చేరుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాల వేసి, నివాళు లర్పించారు. సమ్మెను విరమించి పాత బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి బిఎస్.ప్రభావతి, మట్టం శ్రావణి, శ్రీదేవి, రైతు సంఘం నాయకలు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి.రమణయ్య, కార్యదర్శి ఎస్.సురేష్ పాల్గొన్నారు.

రేణిగుంట: అంగన్వాడీ శిబిరం వద్ద మంగళవారం స్వీట్లు పంచుకుని, టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం శిబిరం వద్ద నుండి ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్, మహాత్మ గాంధీ విగ్రహానికి వెళ్లి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిఐటియు రేణిగుంట, ఏర్పేడు మండల కార్యదర్శులు కె.హరినాథ్, కరీముల్లా, కెవిపిఎస్ మండల కార్యదర్శి సెల్వరాజ్, సిపిఎం నాయకులు ఓ. వెంకట రమణ పాల్గొన్నారు.

కోట: అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించినందుకు స్థానిక కోట అంగన్వాడీ ప్రాజెక్ట్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

నాయుడుపేట: 42 రోజుల నిరవధిక సమ్మె అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయోత్సవ సభ జరిపారు. సిఐటియు నాయకులు శివకవి, ముకుందా, చాపల వెంకటేశ్వర్లు, బి.గోపాలయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: అంగన్వాడీల సమస్యల పరిష్కారం సిఐటియు పోరాట ఫలితంగా సమ్మె విజయవంతం అయ్యిందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకుని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీలు విజయ కుమారి, ముని కుమారి, ధనమ్మ, రాధా, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేటలో..



నాయుడుపేటలో..



శ్రీకాళహస్తిలో..



పుత్తూరులో..



రేణిగుంటలో..

మున్సిపల్ స్కూల్‌ను పరిశీలించిన ఎడ్యుకేషన్ సెక్రటరీ



నెహ్రూ మున్సిపల్ స్కూల్‌ను పరిశీలిస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

నాడు- నేడు స్కూల్ పనుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర ప్రభుత్వ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మంగళవారం తిరుపతిలోని శ్రీపండిట్ జవహరలాల్ నెహ్రూ మునిసిపల్ హైస్కూల్‌ను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరితతో కలిసి పరిశీలించారు. హైస్కూల్లోని తరగతి గదులను, డిజిటల్ బోర్డులను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. నాడు -నేడు స్కూల్ పనుల క్రింద అభివద్ధి చేసిన తరగతి గదుల నిర్మాణాలను, మరుగుదొడ్లను అదేవిధంగా ఆర్వో సిస్టమ్ ద్వారా ఏర్పరిచిన తాగునీటి పనితీరును పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు- నేడు స్కూల్ ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభోదనను మెరుగు పరిచి విధ్యార్థులను ఉన్నత స్థాయి చదువులకు దగ్గరచేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు తెలిపారు. చేపట్టిన నాడు-నేడు పనుల వివరాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడి వెంకటకష్ణరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, ఎంఈవో బాలాజీ, హైస్కూల్ హెడ్ మాస్టర్ మునిశేఖర్, మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహం కూల్చివేతపై నిరసన



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేయడం పట్ల తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయితీ శానప్ప కాలనీవాసులు నిరసన తెలియజేశారు. ఆక్రమణదారులపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా శానప్ప కాలనీవాసులు మాట్లాడుతూ అవిలాల పంచాయతీ సర్వే నెంబర్ 146లో 57 సెంట్లు విస్తీర్ణం గల భూమి ఉందన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఈ కాలువ పోరంబోకు భూమిలో గ్రామానికి సంబంధించిన కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఎంతో విలువైన ఈభూమిపై ఆక్రమణదారుల కన్ను పడిందని, ఈ భూమికి సమీపంలోనే ఆరు ఎకరాల హథీరాంజీ మఠం భూమి ఆక్రమణకు గురైందని చెప్పారు. సమీపంలోనే ఉన్న శానప్పకాలని భూమిపైన ఆక్రమణదారులు దష్టి పెట్టారని, దీంతో మూడు నెలలుగా ఈ వివాదం నడుస్తూ ఉన్నట్టు చెప్పారు. ఈ భూమిని ఎలాగైనా రక్షించుకోవాలన్న తలంపుతో ఈనెల 14వ తేదీ శానప్ప కాలనీ వాసులు ఉమ్మడిగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం అర్ధరాత్రి ఆక్రమణదారులు తొలగించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని కాపాడాలని కాలనీ వాసుల కోరారు. తమకు న్యాయం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆక్రమణదారులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'భూ దందా' పై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్, ఎస్పికి ఫిర్యాదు చేసిన భాదితులు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తమ అనుభవంలో ఉన్న భూమిని కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని బాధితులు చెంగయ్య, అశోక్ నాయక్ తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుపతి అర్బన్ మండలం తిరుపతి టౌన్ సర్వే నెంబర్ 242/84లో గల ఎ.5.73 సెంట్లు భూమి శ్రీహథీ రాంజీ మఠం ద్వారా కౌలుకు తీసుకున్నామని, తమ అనుభవంలో ఉన్న సదరు భూమికి ప్రహరీ నిర్మించుకోవడంతోపాటు దక్షిణం వైపున సుమారు 35సెంట్లు భూమిని నిలుపుకున్నామని తెలిపారు. సదరు భూమి ఖాళీగా ఉందని గమనించిన కొందరు భూకబ్జాదారులు దానిని కబ్జా చేయడానికి యత్నించారని తెలిపారు. ఇది ఏమిటని ప్రశ్నించిన తమపై దాడి చేశారని, పైగా రాత్రికిరాత్రే బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకువచ్చి ఆ భూమిలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఘటనపై ప్రజాసంఘాల నాయకులతో కలిసి సోమవారం పోలీసు అధికారులకు, కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డం పెట్టుకొని ఆక్రమణలు చేస్తున్నారన్న విషయం బయటికి రావడంతో ఎలాగైనా సరే ఆ నిందను తమపై వేయాలనే ఉద్దేశ్యంతో ఉదయానికల్లా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, మేమే తొలగించామని ప్రచారం చేసి అక్కడ విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించామని తమపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వీరి వలన తమకు ప్రాణహాని ఉందన్నారు. లలితమ్మ, శశికళ, కష్ణవేణి, సుగుణమ్మ పాల్గొన్నారు.

సిఎం స్పందించి న్యాయం చేయాలి: భువనేశ్వరి

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానని ఆశ చూపి మంత్రి రోజా తన వద్ద నుంచి రూ.40లక్షలు దశలవారీగా తీసుకున్నారని, ఇప్పుడు పదవి ఇవ్వకపోగా ఇచ్చిన సొమ్ము తిరిగి చెల్లించలేదని పుత్తూరు మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో దళిత రిజర్వేషన్ వార్డు కావడంతో వార్డు ప్రజలు తనను ఏకగ్రీవంగా కౌన్సిలర్‌గా ఎన్నిక చేశారన్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఛైర్మన్‌గా పదవి కోసం మంత్రి రోజాను సంప్రదించగా రూ.70లక్షల అవుతుందని చెప్పారని, తాము అంత ఇవ్వలేమని చెప్పగానే ఆమె తన సోదరుడు కుమారస్వామి దగ్గరకు వెళ్లి మాట్లాడాలని చెప్పారన్నారు. కుమారస్వామి దగ్గరకు వెళ్ళగా ఆయన తన అనుచరుడైన సత్యను తన ఇంటి వద్దకు పంపించడంతో మొదటగా రూ.20లక్షలు చెల్లించామన్నారు. తర్వాత రూ.7, 3, 10 లక్షలు చొప్పున దశలవారీగా మొత్తం రూ.40 లక్షలను ముట్ట చెప్పామన్నారు. కానీ పుత్తూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్‌గా ఎస్సీ జనరల్ కేటగిరీలో గెలుపొందిన హరి అనే వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించారన్నారు. రోజులు గడిచే కొద్ది పదవి కోసం మంత్రి ఇంటిచుట్టూ తిరుగుతూనే ఉన్నా పట్టించుకోకపోవడం, ఫోన్ సమాచారం పంపిన స్పందించకపోవడంతో తనకు న్యాయం చేయాలని మీడియా ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సామాజికవర్గాలకు సమన్యాయం చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి తనకు జరిగిన అన్యాయంపై ప్రత్యేకచొరవ తీసుకొని తన సొమ్ము తనకు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భువనేశ్వరి భర్త సుబ్రహ్మణ్యం, చరణ్, రఘువరన్, ప్రకాష్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ భువనేశ్వరి

రాష్ట్ర స్థాయి టోర్నీకి జిల్లా ఫుట్‌బాల్ టీం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు జిల్లా టీం అర్హత సాధించింది. తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మూడు జిల్లాల స్థాయిలో జరిగిన కోరమండల్ ఫుట్‌బాల్ క్లబ్‌ల చాంపియన్షిప్‌ని తిరుపతి జిల్లాకు చెందిన సీనియర్ ఫుట్‌బాల్ టీం రాష్ట్రస్థాయిలో టోర్నీకి అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆ టీంను తిరుపతి జిల్లా క్రీడా అధికారి సయ్యద్ సాహెబ్, తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్ అభినందించారు. ఈసందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ డైనమాస్ ఫుట్‌బాల్ క్లబ్ చొరవ తీసుకొని తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సహకారంతో మంచి ఫుట్‌బాల్ క్రీడాకారుల్ని తయారు చేయడం అభినందనీయమని, వారు సాధించిన విజయంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి ఏ.రెడ్డప్ప, కోచ్ వినోద్, బివి.రమణ, చంద్రారెడ్డి, మునయ్య, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

భారతీయ కళలను విశ్వవ్యాప్తం చేయాలి

త్వరలో కళాశాలలో వజ్రోత్సవాలు : జేఈవో

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: భారతీయ పురాతన సంస్కృతి, సాంప్రదాయాలైన సంగీత, నత్య కళలను విశ్వవ్యాప్తం చేసి, భవిష్యత్తుతరాలకు అందించాలని టీటీడీ జేఈవో సదాభార్గవి పిలుపునిచ్చారు. తిరుపతిలోని ఎస్వీ సంగీత నత్య కళాశాలను మంగళవారం జేఈవో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జేఈవో మాట్లాడుతూ, శ్రీవారి అనుగ్రహంతో టీటీడీ తరతరాలుగా మన పూర్వీకులు అందించిన ప్రాచీన కళలకు ప్రాణం పోస్తున్న గొప్పసంస్థ అన్నారు. సంగీతం, నత్యం అతి కష్టమైన, మనస్సుకు దగ్గరగా ఉన్న విద్య అని చెప్పారు. ఎంతో చరిత్ర ఉన్న సంగీత నత్య కళాశాల, విశ్వవిద్యాలయం స్థాయికి చేరుకోవడానికి అధ్యాపకులు, విద్యార్థులు కషి చేయాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శనలు ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీటీడీ స్కాలర్‌షిప్ రూపంలో లక్ష రూపాయలు అందిస్తోందని చెప్పారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వెనుక ఉన్న పాత టీటీడీ పరిపాలన భవనంలో సంగీత, నత్య మ్యూజియం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. కళాశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం రూ.11కోట్లతో నూతన హాస్టల్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కళాశాలలో వజ్రోత్సవాలు వారం రోజులు పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్వీ సంగీత, నత్య కళాశాల విద్యార్థులు తమ సంగీత, నత్య, వాద్య సంగీతంలో శ్రీవారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. సీఈవో శేష శైలేంద్ర మాట్లాడుతూ, మన వేదాలలో ఉన్న పురాతన కళలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భారతదేశం భరతనాట్యం, కూచిపూడి తదితర నాట్యాలు సంగీత వాద్య కళల సమూహమన్నారు. భారతీయ జీవన విధానం మన సంస్కృతిపై ఆధారపడి ఉంటుందని, మన సంస్కతి సాంప్రదాయాలను నిలబెట్టిన సనాతన మహర్షులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కళాశాల స్థాయిలోనే అష్టాదశ ప్రాజెక్ట్ రావడం గొప్ప విషమన్నారు. మన వేదాల్లోని సంస్కతిని కళాకారులు ఏవిధంగా ప్రదర్శించాలి, తదితర అంశాలను వివరించారు. అనంతరం ఎస్వీ డోలు, నాదస్వరం పాఠశాలలో 6 సంవత్సరాల డిప్లమో కోర్సు పూర్తి చేసిన 19మంది విద్యార్థులకు లక్ష రూపాయలు గౌరవ పారితోషికాన్ని జేఈవో విద్యార్థులకు అందించారు. తరువాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకుముందు జేఈవో, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఈవో భాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దుబాల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కాంప్లాన్'కు అంబాసిడర్‌గా 'స్నేహ'

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: జడస్ వెల్నెస్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ హెల్త్ ఫుడ్ డ్రింక్ అయిన కాంప్లాన్ కు సుప్రసిద్ధ దక్షిణ భారత నటి స్నేహతో తమ నూతన ప్రచారం 'ఐయామ్ కంప్లాన్ బాయ్/గర్ల్'ను ప్రారంభించింది. కొత్త కమ్యూనికేషన్‌లో స్నేహ ఎదుగుతున్న పిల్లల కోసం ప్రోటీన్ ఆవశ్యకతను వెల్లడించనున్నారు. ఇతర ప్రముఖ పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే 63శాతం ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉన్న కాంప్లాన్‌ను ఉత్తమ పరిష్కారంగా సిఫార్సు చేశారు. 34 ముఖ్యమైన పోషకాలతో పాటు పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే మిన్నగా 63శాతం ఎక్కువ ప్రోటీన్ ఇందులో ఉందని ఆమె తెలిపారు. జెడ్ఎస్ వెల్నెస్ సీఈఓ తరుణ్ అరోరా మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల విభాగంలో కాంప్లాన్ ఒక ఐకానిక్ బ్రాండ్. ఇది 100 శాతం మిల్క్ ప్రోటీన్‌ను కలిగి ఉంది. పిల్లల పూర్తి ఎదుగుదలకు సరైన పరిమాణంలో మంచి నాణ్యమైన ప్రోటీన్‌ను అందించాల్సిన అవసరాన్ని, తాము కొన్ని సంవత్సరాలుగా తల్లులకు తెలియజేస్తున్నామన్నారు. దీనిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

25న గ్రూప్ 2 డీవైఈవో అవగాహన సదస్సు

ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్ 2 డీవైఈవో అవగాహన సదస్సును డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీన స్థానిక యశోదానగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పోటీపరీక్షల నిపుణులు గుంటూరు, కృష్ణా జిల్లాల శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే వివిధ సబ్జెక్టు నిపుణులు కూడా హాజరవుతారని, నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొని వారికున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. సదస్సు అనంతరం ప్రతి ఒక్కరికీ ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాకర్స్ ఆధ్వర్యంలో

సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి



ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : లయన్స్ క్లబ్ అధ్యక్షులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను తిరుపతి కరకంబాడి రోడ్డు నందలి వినాయకసాగర్‌లో వాకర్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారతదేశ చరిత్రపుటల్లో కీర్తికిరీటల్లా నిలిచిపోయిన నేతల్లో ప్రముఖుడు. దాస్య శంఖలాల్లో మగ్గుతున్న భారతీయులకు అభయహస్తం అందించి, నూతనోత్సాహాన్ని నింపిన మహనీయుడని పేర్కొన్నారు. దేశంకోసం తన ప్రాణత్యాగం చేసిన మహనీయుడని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం వారి బాటలో నడవాలని సూచించారు. తరువాత సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్కాట్ కష్ణప్రసాద్, జగన్నాధం, బెల్లంకొండ సురేష్, బాసికార్ల రఘు, బాలాజీ నాయుడు, యోగ వెంకటేష్, కమలమ్మ, రామారావు పాల్గొన్నారు.

'కుల గణన' సర్వేను వేగవంతం చేయండి: ఎంపీడీవో

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో కులగణన సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో సాయి లహరి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కులగణన సర్వే చాలా నత్తనడకన జరుగుతుందని కార్యదర్శులు పూర్తి బాధ్యత తీసుకుని సర్వే వేగవంతం చేయించాలని తెలిపారు. సర్వే చేసే వలంటీర్లతో పాటు ఒక సచివాలయ సిబ్బంది ఇన్చార్జిగా ఉండి సర్వే చేయించాలన్నారు. ప్రతి గ్రామంలో సర్వే జరిగే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో త్రివిక్రమ్‌రావు, ఈవోఆర్డి రాజశేఖర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాంపాళెం దళితవాడలో అనారోగ్యంతో మృతి చెందిన నాగరాజు కుటుంబ సభ్యులకు సర్పంచ్ మాచావళ్ళు బీమా నగదు 10 వేల రూపాయలు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశభక్తిని, క్రమశిక్షణ లను కొనియాడారు. గణిత ఉపాధ్యాయులు లయన్ జి రామయ్య మాట్లాడుతూ' అజాద్ హింద్ ఫౌజ్' పోరాటాన్ని, త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బాలరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు గణపతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

28న బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈ నెల 28న 32వ అఖిల భారత బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకట గాయత్రి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శేషగిరిరావు తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా, ఎఫ్‌ఓబి ఎంఐఎస్ సంయుక్త ఆధ్వర్యంలో 28వ కంచి పాదక మండపంలో ఉచిత బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో విశ్వనాధ్, సుబ్బారావు, చిత్రపు హనుమంతరావు, రామకృష్ణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పాకాల: అపరిష్కృత ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల బిటిఎ నాయకులు మంగళవారం తహశీల్దారు భాగ్యలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల దీర్ఘకాలికంగా పరిష్కారం ఉపాధ్యాయ సర్వీసు, ఆర్థిక, విద్య సంబంధిత సమస్యలు జనవరి 21 లోపు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి టి ఏ నాయకులు ఆంజనేయులు, రామ్మూర్తి, జయ బాల, విశ్వనాథం, పున్నాకు వెంకటయ్య, వెంకటయ్య, విజయమోహన్, జ్యోతి, రాజేంద్రుడు, గణేష్, శివ ప్రసాద్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

శ్రీసిటీ సందర్శన

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: ఏపీ గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమాఖ్యకు చెందిన 35 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఆ సంస్థ ఛైర్మన్ జి.ప్రకాశం యాదవ్ , మేనేజింగ్ డైరెక్టర్ టి దామోధర్ నాయుడు నేతృత్వంలో శ్రీసిటీని మంగళవారం సందర్శించారు. విభిన్న పరిశ్రమలకు నిలయమైన శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతిని నేరుగా వీక్షించి, పలు అభివృద్ధి అంశాలను తెలుసుకోవడం వీరి పర్యటన ముఖ్య ఉద్దేశం. శ్రీసిటీ జనరల్ మేనేజర్ (ప్రభుత్వ సంబంధాలు) వి.భగవాన్ ప్రతినిధుల బృందానికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ మౌలిక వసతులు, ప్రగతి ప్రత్యేకతల గురించి వివరించారు. అనంతరం వారు శ్రీసిటీ పరిసరాలను సందర్శించి, ఇక్కడ వ్యాపారానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. వివిధ రంగాలు, వివిధ దేశాలకు చెందిన అత్యుత్తమ తయారీ పరిశ్రమలను శ్రీసిటీకి తీసుకొచ్చి, భారీ ఉపాధి అవకాశాలను కల్పించడం పట్ల శ్రీసిటీ యాజమాన్య కృషిని వారు ప్రశంసించారు.

మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించాలి: ఎంఈవో

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రుచికరంగా వడ్డించాలని దొరవారిసత్రం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ కృష్ణయ్య (2) ప్రధానోపాధ్యాయునికి సూచించారు మండల పరిధిలోని నెలబల్లి ఎంపియుపి పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పిల్లలు, ఉపాధ్యాయులు హాజరు పట్టికలతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. పిల్లలకు వడ్డిస్తున్న జగనన్న గోరుముద్ద ఆహార పదార్థాలను రుచి చూసి, విద్యార్థుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామయ్య పాల్గొన్నారు.

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యా మండలి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రు ఎడ్యుకేషన్ యూనిసెఫ్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం సమీక్ష సమావేశం ఉపకులపతి ఆచార్య డి భారతి ఆధ్వర్యంలో వీసీ ఛాంబర్లో మంగళవారం నిర్వహించారు. ఉన్నత విద్యా మండలి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రు ఎడ్యుకేషన్ యూనిసెఫ్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా రాష్ట్ర స్థాయిలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో పాల్గొని సమాజంతో మమేకమై సామాజిక సేవ చేయడం, ఇందులో భాగంగా విద్యార్థులు రెండు నెలల పాటు ఊరిలో ఉన్న ప్రైమరీ స్కూల్ కు వెళ్లి 10 నుండి 15 మంది పిల్లలను గుర్తించి వారికి నుంచి నేర్పించి ప్రోత్సహించటం. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి ముఖ్య కారణం సర్వేలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల లెర్నింగ్ లెవెల్స్ చాలా తక్కువగా ఉండడం, ఐదు ఆరు తరగతుల విద్యార్థులకు రాయడం రాకపోవడం, భవిష్యత్తులో దీని పరిణామాలు తీవ్రంగా ఉంటుందని పరిష్కారం దిశగా ఈ ప్రయత్నం జరుగుతోందన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో విద్యార్థినులు ఎల్ఐపి ప్రోగ్రాం ను వారి వారి స్వగ్రామాలలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సమావేశంలో విద్యార్థినులు వారి వారి అనుభవాలను వారు నేర్చుకోవలసిన అంశాలను, నేర్చుకున్న విషయాలను సభాముఖంగా ప్రొజెక్టు రూపంలో తెలిపారు. విచ్చేసిన అతిథులు విద్యార్థినులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజని, దేవకుమార్-సెక్రటరీ సీఈఓ బి సిడిఈ, ప్రొఫెసర్ జె. కాత్యాయని బి సి డి ఈ డైరెక్టర్, ప్రొఫెసర్ కిషోర్, డాక్టర్ ఎన్ శ్రీ రజని, బి విజయభాస్కర్ జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష, యూనిసెఫ్ అధికారులు శేషగిరి మధుసూదన్, వి.స్వాతి దేవ్, కల్పనా నోడల్ ఆఫీసర్ , రమా డైరెక్టర్ శిక్షణ ఫౌండేషన్, అప్పారావు, ఆపరేషన్ మేనేజర్, శిక్షణ ఫౌండేషన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్వవిద్యాలయం అధికారులు

ఎరువులు డివిజన్ దాటితే వేటు తప్పదు: ఏడీ

ప్రజాశక్తి -బాలాయపల్లి : వ్యవసాయ పంటలకు సంబంధించిన ఎరువులు డివిజనల్ దాటి విక్రయం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని గూడూరు వ్యవసాయ శాఖ ఏడీ గోపీనాథ్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న రసాయనిక ఎరువుల దుకాణా లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సంబంధించి రైతులకు మాత్రమే వ్యవసాయ ఎరువులను విక్రయించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా విక్రయిస్తే లైసెన్సులను రద్దుచేసి క్రిమి నల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కొంత మంది ఎరువులు దుకాణ యాజ మాన్యం అధిక రేట్లకు అమ్మకాలు జరగకుండా చూడాలని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష, బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు నల్లటి. రాంబాబు నాయుడు ఉన్నారు.


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ కలెక్టర్, ప్రస్తుత సీఎంఓ సెక్రెటరీ భరత్ నారాయణ గుప్తా పుట్టినరోజు వేడుకలను మంగళవారం డాక్టర్ నైనారు పృథ్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబులి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శుక బ్రహ్మాశ్రమం వద్ద పేదలకు అన్నదానం చేశారు. జిల్లా కలెక్టర్ గా భరత్ గుప్తా చేసిన సేవలను ఈ సందర్భంగా నైనారు పృద్వి కొనియాడారు. ఏర్పేడు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ నైనారు పొన్నారావు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పార్లపల్లి గ్రామ సమీపంలో కోడి పందేలు ఆడుతున్నారని ఎస్ఐ నరసింహంకు అందిన సమాచారంతో తమ సిబ్బందితో మంగళవారం దాడులు నిర్వహించారు. కోడి పందేల స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రెండు కోళ్లు, 1500 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇకపై మండలంలో కోడిపందేలు ఆడినట్లు తెలిసినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రంగా శరత్, నరేష్ పాల్గొన్నారు.

మంగళంలో వాల్ పోస్టర్ల రగడ

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): మంగళం పంచాయతీలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఫోటోతో టిడిపి మేనిఫెస్టో కలిగిన వాల్‌పోస్టర్లను స్థానిక టిడిపి నాయకుల ఇళ్లకు అంటించుకున్నారు. ఈక్రమంలో ఎక్కడ గాని ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదని స్థానిక పంచాయతీ సెక్రటరీ రాజేష్ పంచాయతీ సిబ్బందితో తొలగింపునకు ఆదేశాలు జారీచేశారు. పంచాయతీ సిబ్బంది తొలగింపునకు ఉపక్రమించడంతో టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పులివర్తి సుధారెడ్డి ఏ కారణం చేత గోడలకు అంటించిన వాల్‌పోస్టర్లను తొలగిస్తున్నారో చెప్పాలని మంగళం సచివాలయం భవనం ముందు టిడిపి శ్రేణులతో కలిసి బైఠాయించారు. వాల్‌పోస్టర్లు కూడా ఉండరాదని ఏదేని ఆర్డర్ ఉంటే ఇవ్వాలని అప్పుడే నిరసన విరమింప చేస్తామని చెప్పారు. దీంతో ఓ దశలో టిడిపి, వైసీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింప చేశారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్ నిబంధనలను లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు.

అప్పుల బాధతో యువకుడు బలవన్మరణం

ప్రజాశక్తి-నాయుడుపేట: అప్పుల బాధ తాళలేక యువకుడు ఉరివేసుకొని మరణించిన సంఘటన నాయుడుపేటలోని లోతువాణి గుంటలో మంగళవారం చోటు చేసుకుంది. నాయుడుపేట లో బైక్ మెకానిక్ గా పని చేస్తున్న అరవ వెంకటేశ్వర్లు(40) మంగళవారం సాయంత్రం ఎవరూ లేని సమయంలో వాళ్లు అద్దెకుంటున్న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య నాయుడుపేట లోనే నారాయణ స్కూల్ లో టీచర్ గా పని చేస్తోంది. ఆమె ఇంటికి వచ్చి చూసేసరికి ఉరివేసుకున్న భర్తని చూసి నిశ్చేష్టు తేరుకుని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకటగిరి కి చెందిన యువకుడు, అతని మేనమామల ఊరైన నాయు డుపేటలో బైక్ మెకానిక్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. పలు కారణా లవల్ల అప్పులు ఎక్కువ కావడం తో వాళ్లకు సమాధానం చెప్పలేక బలవన్మ రణానికి పాల్పడ్డాడని సన్నిహితులు తెలిపారు. వైద్య పరీక్షలు అనంతరం అతని భౌతిక కాయాన్ని వెంకటగిరి కి తరలించారు. భార్య పిల్లల రోదనలు చుట్టు పక్కలవారిని కన్నీరు పెట్టించాయి.


ఆత్మహత్య చేసుకున్న వెంకటేశ్వర్లు (ఫైల్‌ఫొటో)


నూతన ఓటర్ల జాబితాను అందిస్తున్న తహశీల్దారు భార్గవి

కొత్త ఓటర్ల జాబితా పంపిణీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: కొత్త ఓటర్ల జాబితాను తహశీల్దారు భార్గవి మంగళవారం డిఎల్ఓ లకు పంపిణీ చేశారు. మండలంలో 135 పోలింగ్ బూత్‌లు ఉండగా 135 మంది డీఎల్‌ఓలకు కొత్త ఓటర్ల జాబితాను అందించారు. ఈ జాబితా ప్రకారం కొత్త ఓటర్లను చేర్పించడం ఏవైనా కారణాలవల్ల ఓట్లు తెలియక పోయినా వాటిని సరిచేసి చేర్పించాలని, ప్రతి ఇంటికీ వెళ్లి నిజమైన ఓటర్లు మాత్రమే ఈ జాబితాలో చేర్చాలన్నారు. ఏవైనా పొరపాట్లు ఉంటే మృతుల పేర్లు, ఇతర దేశాలలో ఉన్న వారి పేర్లను సంబంధిత అధికారులకు తెలిపి వారి పేర్లు తొలగించాలని వారు పేర్కొన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో మొత్తం 25,786 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 12,505 కాగా, మహిళా ఓటర్లు 13,279 మంది ఉన్నారని వారిలో మార్పులు, చేర్పులు సరిచేసి త్వరగా మండలంలోని డిఎల్‌వోలకు అప్పగించిన పనిని పూర్తి చేయాలని వారికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు , సీనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి, 35 మంది డిఎల్‌ఓలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

ప్రజాశక్తి- నారాయణవనం: నారాయణవరం మండలం ఎరుకంబట్టు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష – 2 కార్యక్రమాన్ని వైసిపి మండల నాయకులు, అధికారులు మంగళవారం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. రోగులకు మందులు ఇచ్చి వారి ఆరోగ్యం పట్ల పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దర్శిత్ రాజ్ ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ నాగూరు, ఏలుమలై, చీరాలయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి టౌన్ బ్యాంకు సేవలు మరింత విస్తృతం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు ఆ బ్యాంకు ఛైర్మన్ శెట్టిపల్లి సురేష్ తెలిపారు. స్థానిక టౌన్ బ్యాంక్ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1921లో స్థాపించిన టౌన్ బ్యాంక్ గత 103 సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ' మన ఊరు-మన బ్యాంకు' అన్న నినాదంతో పనిచేస్తోందని వివరించారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఆదివారం కూడా బ్యాంకు సేవలను కొనసాగిస్తున్నామని, ఈ కొత్త ఏడాది ఫిబ్రవరి నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. బ్యాంకులో భాగస్వామ్యం కలిగిన ప్రతి లబ్ధిదారుడికి 2000వ సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న డివిడెంట్ ను 8 శాతం వడ్డీతో కలిపి వారి సేవింగ్స్ ఖాతాలోకి జమ చేస్తున్నామని చెప్పారు. మార్టిగేజ్ రుణాలపై 15 శాతం నుంచి 12 శాతానికి వడ్డీ భారం తగ్గించినట్లు తెలిపారు. బంగా రంపై తొమ్మిది శాతం వడ్డీతో రుణాలు ఇస్తామన్నారు. అంతే కాకుండా మార్టిగేజ్ రుణాల పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచామని ఆ పరిమితిని రూ.10 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ సేవలు కూడా ఏడది ఫిబ్రవరి నుంచి అందుబాటులోకి వస్తాయని సూచించారు. త్వరలో బ్యాంకు డిజిటల్ సేవలోకి అడుగు పెడుతోందనీ, ఖాతాదారులకు ఏటీఎంలు కూడా అందజే స్తామని చెప్పారు. అంతేకాకుండా గృహ నిర్మాణాలకు అవస రమయ్యే రుణ సదుపాయం బ్యాంకు ద్వారా కల్పిస్తామని తెలిపారు. పట్టణ ప్రజలు టౌన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న శ్రీకాళహస్తి టౌను బ్యాంకు ఛైర్మన్ శెట్టిపల్లి సురేష్

బీసీల అభ్యున్నతి జగనన్నకే సాధ్యం : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- ఏర్పేడు : బీసీల సంక్షేమం, అభివృద్ధి జగనన్నకే సాధ్యమని బీసీలు రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఏర్పేడు మండలం ఆమందూరు బీసీ కాలనీకి చెందిన ఎం. వల్లెమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆయన మంగళవారం సిపాయి భరోసా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఎమ్మెల్సీ స్థానం బీసీ అయిన తనకు ఇస్తే ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు టిడిపి గూటికి చేరారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, డాక్టర్ బాబు, లోకనాథం, రవి, చిన్నఅమ్ములు పాల్గొన్నారు.


వైన్‌షాపు కారణంగా రహదారిపై స్తంభించిన రాకపోకలు

వైన్ షాప్ వల్ల రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం సదాశివపురం నుండి రాజుల కండ్రిగ మధ్యలో ఉన్న వైన్ షాప్ రోడ్డు పక్కనే ఉండడం వల్ల మంగళవారం ఉదయం ఒక్కసారిగా మందుబాబులు కిక్కిరిసి పోవడంతో ఇటు ముసలిపేడు అటు పాపా నాయుడుపేట వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ స్తంభించడంతో ఇబ్బందిగా మారింది.

బీసీ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి -చిల్లకూరు: చిల్లకూరు మండల పరిధిలోని తిక్కవరం గ్రామంలో బీసీ అసోసియేషన్ సమావేశం మేకల కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా మునిశేఖర్ వ్యవహరించారు. బీసీ నాయకులు మాట్లాడుతూ మహిళా సంఘం అధ్యక్షురాలు లీలావతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సునీల్‌కు ఓట్లేసి గెలిపించాలని కోరారు. విద్యార్థి దశ నుంచి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ లో పనిచేస్తూ కాలేజీలో యూనియన్ సెక్రెటరీగా గెలిచి విద్యార్థులకు సేవలు అందించి తర్వాత గూడూరు మున్సిపాలిటీకి చైర్మన్‌గా గెలిచి గూడూరు పట్టణ ప్రజలకు సేవలు అందించారని, అటువంటి నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరం వుందన్నారు. నాయకులు ఎస్వి రమణారెడ్డి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సునీల్ మాట్లాడుతూ వైసిపి పానలో అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చిల్లకూరు మండల నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: సిఐటియు

ప్రజాశక్తి-నాయుడుపేట: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రిస్క్ ,హెల్త్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు పని ప్రదేశంలో ఇప్పటికే అనేకమంది తీవ్ర గాయాల పాలయ్యారని వారికి గ్లౌజులు వంటి సేఫ్టీ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయిం చాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. సంక్షేమ పథకాలు అమలులో కూడా రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం కార్మికుల పట్ల మెతక వైఖరిని అవలంబిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, వీరాస్వామి, మస్తాన్, రామచంద్ర పాల్గొన్నారు.


కమిషనర్‌కి వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శన

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రామచంద్రాపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖం ఆధ్వర్యంలో రాజస్థాన్,మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, గుజరాత్ ఛత్తీస్‌ఘఢ్, ఉత్తర ప్రదేశ్ నుండి ఎన్సిఎన్ఎఫ్ సెక్రటేరియట్ టీమ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించింది. మంగళవారం మండలంలో కుప్పంబాదురు యూనిట్ రాయల చెరువు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పలు రాష్ట్రాల నేచురల్ ఫామింగ్ ప్రతినిధులు 11 మంది సందర్శించి, విధివిధానాలను డిపిఎంని టీం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే ఏటీఎం, ఏ గ్రేడ్, పిఎండిఎస్ పద్ధతులపై మండల ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మండల టీం లీడర్ విమల, ఎంటి రాగమ్మ, యూనిట్ ఇన్చార్జులు, ఫార్మా సైంటిస్టులు, ఐ సి ఆర్ పి లు రైతులు పాల్గొన్నారు

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేకును కట్ చేసి పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు , మాజీ జడ్పిటిసిలు సునీత, సుధాకర్ నాయుడు, వీర రాఘవులు,. మాజీ ఎంపీటీసీ రాజ్యలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు ఉష, మధు నాయుడు, మునిరాజా, సుందరయ్య వెంకటాచలం, ముని సుబ్బయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓజిలి: మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు ఎద్దల శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి నిరంజన్, పాదర్తి ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంటు బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య , ఖలీల్ , సుబ్రహ్మణ్యం రాజు, పురుషోత్తం రాజు , సతీష్ చంద్ర, వెంకటేశ్వర్లు నాయుడు, అల్లాబక్షు, అట్లా మల్లీ , నాగయ్య, కార్తీక్ రాజు పాల్గొన్నారు.

కేవిబిపురం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కెవిబి పురం మండలంలో ఆ పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా గుడి వద్ద పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ కందస్వామి, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి, ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ యస్‌సి సెల్ అధ్యక్షులు సాదు, వాణిజ్య విభాగం అధ్యక్షులు చంద్రయ్య నాయుడు, సర్పంచ్ బాలాజీ, మాజీ సర్పంచ్ చెంగారెడ్డి, మాజీ యంపిటిసి మునికృష్ణయ్య, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు. 200 మంది వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. టిడిపి మహిళా విభాగం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు చక్రాల ఉషా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బొజ్జల రిషితా రెడ్డి, విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండల కేంద్రంలో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు ఇట్లగుంట రత్నయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, ఏకోళ్ళ మాజీ సర్పంచ్ యాగాని కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు సంచి విజయ్ కుమార్, నాయకులు రవీంద్ర నాయుడు, నాగేంద్ర నాయుడు, గోపాల్ రెడ్డి ఎస్. కె షబీర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


గూడూరులో

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువత, నాయకులు, కార్యకర్తలు , మహిళలతో కలసి కేక్ కట్‌చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, గూడూరు పట్టణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, కార్యదర్శి గుండాల భారతి, పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి పాల్గొన్నారు.

రేణిగుంట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీకాళహస్తి టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కేక్ కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, కెన్నన్ రెడ్డి, రవి, ఉదయ్ కుమార్ రెడ్డి, నాధముని రెడ్డి, నవాబు మునస్వామి నాయుడు, డి పుష్పనాధన్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.


రామచంద్రాపురంలో

రామచంద్రాపురం, చంద్రగిరి: నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను రామచంద్రాపురం, చంద్రగిరి మండలాలలో ఘనంగా నిర్వహించా రు. చంద్రగిరి బస్టాండ్ కూడలిలో షామియానా వేసి భారీ కేక్ కట్ చేసి నాయకులు అభిమానులు ప్రజలకు పంచిపెట్టి ఆనందోత్సాహాల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు , జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, బాపనపట్టు అమ్ములు, ఈశ్వర వాక శివ కోటేశ్వర్ రెడ్డి, సింగుసుధా, లంకెల లలిత, సక్కూరు ధనుంజయ రెడ్డి, రాకేష్ చౌదరి, నాగరాజ నాయుడు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో: నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను ఆర్‌సి పురంలో మండల టిడిపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆర్‌సి పురం ప్రధాన కూడలి వద్ద వారి కేకులు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, ఈ ఉమాపతి నాయుడు, కే నరసింహారెడ్డి, పూజారి సుబ్రహ్మణ్యం, మోహన్ యాదవ్, కే గిరిధర్ రెడ్డి, సి రవి, మధుసూదన్ రెడ్డి, జయ చంద్ర నాయుడు, కోరా హరి ప్రసాద్, పంతల వెంకటేష్ నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, ఈ. మురళి నాయుడు పాల్గొన్నారు.

బాలాయపల్లి : మండల కేంద్రంలోని కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి రాయి సత్యం నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, యూనిట్ ఇంచార్జి తాళ్లూరి ప్రసాద్ నాయు డు, సి వెంకట కృష్ణమ నాయుడు, పులకంటి మురళి, బాబు రెడ్డి,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యర్రావారిపాలెం: నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల టిడిపి తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బోడెవండ్లపల్లి సమీపంలోని శివాలయంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేయించి అనంతరం భారీ కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్ల సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడివి, జనసేన నాయకులు పాల్గొన్నారు.


పుత్తూరు లో

పుత్తూరు టౌన్ : నగరి నియోజక వర్గం పుత్తూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు బి.ఎస్. హరి ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. లోకేష్ పుట్టిన రోజును పురస్కరించకుని శ్రీ ద్రౌపదీ ధర్మరాజుల సమేత దేవస్థానం, తోపులో అశేష జన వాహినీ మధ్య లోకేష్ పుట్టిన రోజును బాణా సంచాలను పేల్చి,15 కేజీల కేకును రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డిఎస్ గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, చేతుల మీదుగా కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణాకరన్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, జిల్లా టి.ఎన్.టి యు.సి అధ్యక్షులు మాధవ నాయుడు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శ్రీరామ్, పుత్తూరు పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు అడుసుమల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఇళంగోవన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు తిరుమల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం ఊర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శి రవీంద్రనాయుడు, విజయ్ కుమార్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు వాసు, రవి, గోపాల్ నాయుడు, శివ , టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

పాకాల: మండల కేంద్రంలో పాకాల టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి: డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో బాలన్న యువసేన పలు కార్యక్రమాలు చేసి లోకేష్ పుట్టిన రోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బాలన యువసేన ఆధ్వర్యంలో జగదీష్, కిషన్ , దత్తు ఇతరులు రుయా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు కేకులు పంచిపెట్టారు. పెరుమాళ్ మధు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు వివేక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

సొంత గూటికి జంగాలపల్లి హరికృష్ణ నాయుడు

ప్రజాశక్తి-పాకాల:మండలంలోని మగరాల జంగాలవల్లికి చెందిన హరికృష్ణ నాయుడు ఇటీవల టిడిపి నుంచి వైసిపిలో చేరారు. హరికృష్ణ నాయుడు 24 గంటలు గడవకముందే మంగళవారం చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి సమక్షంలో మళ్లీ సొంత పార్టీ టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా హరికృష్ణ నాయుడు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద నాయుడు, ఈశ్వర్ చౌదరి, డేవిడ్ సురేష్, గిరి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



In The Court of the Principal Senior Civil Juge of Tirupati
I.A.No.166/2018, O.S.No.83/2018
C.N.Ravi Kumar ...Petitioner/Plaintiff
V/s
M.Gajendra Kumar...Respondent/Defendant
NOTICE/SUMMONS TO THE RESPONDENT/DEFENDANT
M.Gajendra Kumar S/o M.Ranganna, Business, D.No.2-23, Annamaiah Nagar, Avilala Post, Sai Nagar Panchayath, Tirupati Rural Mandal
పై కేసును వాది మీ నుంచి సొమ్ము వసూలు చేసుకునేందుకు దాఖలు చేసియున్నారు. పై దావాలో ఐ.ఎ.నెం.166/2018ను మీకు సంబంధించి స్థిరాస్తి జప్తుకు వేసియున్నారు. ఐ.ఎ.నెం.166/2018లోను, పై దావాలోను మీ హాజరు నిమిత్తం పై కేసును తేది. 30.01.2024కి వాయిదా వేసియున్నారు. పై తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు నేరులో గానీ, లేక మీ వకీలు ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరాలు తెలుపుకోవచ్చును. లేనియెడల గౌ|| కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.
వాయిదా తేది. 30.01.2024
టి.మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు)
పిటీషనర్/వాది తరపున న్యాయవాది, తిరుపతి
సెల్: 9440754214

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 48 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Molagamudi Siva Prasad** and 3 Others ... Opponents.
Notice
To,
Opp-2. **Shaik Hussain,** S/o Late **Masthan Saheb,** Occ: Engineering Department, APS.M.MAN, South Central Railway / Vijayawada Division. Resident at D.No. 92C, Railway Quarters, East Gudur, Gudur-524101.
Opp-4. **Molagamudi Rajasekhar,** S/o **Rangaiah,** Occ: Vegetable Business at Gudur. Resident at D.No.10/358, Sathrapu Veedhi, East Gudur, Gudur-524101.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 85 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Aluru Penchala Prasad** and 3 Others ... Opponents.
Notice
To,
Opp-2. **Mamuduru Penchala Babu,** S/o **Hazarathaiah,** Occ: Bill Collector, Gudur Municipality-524101, Tirupathi District., resident at D.No. 10/325, Arundhathi Wada, Gudur-524101.
Opp-3. **Guduru Chandraiah,** S/o **Munuswamy,** Occ: Police Constable, Gudur-1, Town Police Station-524101, Tirupathi District., resident at Arundhathi Wada, Kota Poluru, Sullurupeta-524121.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**